విశాలాంధ్ర

శాంతి, స్వాతంత్ర్యసాధన నిమిత్తమై భారతదేశంలో విశాల జాతీయ సంఘటన

సోవియటు, చైనా, కొరియా ప్రజా ప్రభుత్వాల చొరవ ఫలితంగా ప్రపంచశాంతి ఉద్యమం పురోగమించడానికి మహదవకాశాలు లభించుతున్న సమయంలో "క్రాస్ రోడ్స్" పత్రిక జీవితం అయిదో సంవత్సరంలో అడుగు పెడుతున్నది. ఈ క్లిష్టసమయంలో, శాంతిపట్ల తమ గాఢ ప్రేమను అన్నిరకాల దురాక్రమణపట్లనూ యుద్ధం పట్లనూ తీవ్రద్వేషాన్ని వ్యక్తపరచిన భారతీయ ప్రజలు శాంతి సాధనకు ప్రయత్నించే వివిధదేశాల ప్రజలతో పాటు నిశ్చిత పాత్ర వహించగలరు.

ఇండియా విధానంలోని క్రొత్త ధోరణుల మార్పుల చిహ్నాలను ప్రపంచ ప్రజలు ఎంతో శ్రద్ధాసక్తులతో పరిశీలిస్తున్నారు.

కొరియాలో సిగ్గులేకుండా జోక్యం కలిగించుకొని అమెరికా యుద్ధం ప్రారంభించింది. దీనితో ఇండియాలోని అన్ని తరగతుల ప్రజలు కండ్లు తెరిచారు. ఆసియా ప్రజలకు వ్యతిరేకంగా దూర ప్రాచ్యంలో విస్తరించు తున్న సామ్రాజ్యవాద దురాక్రమణ ప్రమాదాన్ని రోజురోజుకూ గ్రహించ మొదలు పెట్టారు.

భారతీయుల సామ్రాజ్యవాద వ్యతిరేకత

మూడేండ్లక్రితం బెనగల్ రామారావు ఐ. రా. స. లో మొదటివారి ఇచ్చిన నోటు ఇండియా ప్రజాభిప్రాయాన్ని వ్యక్తిపరచను కొరియా, వియట్‌నామ్, మలయాలలోని యుద్ధాలు ఇండియన్ ప్రజలు సామ్రాజ్యవాద వ్యతిరేక ద్వేషాన్ని మరింత రెచ్చగొట్టాయి.

ఇండియన్ ప్రజాభిప్రాయం ఇలా అభివృద్ధి చెందటం శాంతి ఉద్యమం పెంపొందటంలో మాత్రమే వ్యక్తపడుట లేదు. ఆసియాలోను ప్రపంచ పరిస్థితులలోను వచ్చిన కొత్త మార్పుల కనుగుణ్యంగా ఇండియా రాజకీయ వ్యవహారాలలో వచ్చిన కొత్త సూచనలలో గూడ కొంతవరకు ఇండియన్ ప్రజాభిప్రాయం వెల్లడవుతుంది.

ఈ క్రింది చెప్పిన ఘటనలు ప్రపంచ వ్యాప్తంగా ఇతర దేశాల దృష్టిని ఆకర్షించాయి: జే. బి. ప్టాస్ మృతిక ప్రధాని నెహ్రూ హృదయం కరిగినట్లు ఇచ్చిన జోహార్లు, ప్టాలిన్ మరణించక పూర్వ ఇండియా రాయబారి ఆయనతో ఇంటర్వ్యూ స్టాలిన్‌తో డాక్టర్ కిట్లూ ఇంటర్వ్యూ; చైనా, ఫార్మోజాల విషయమైన జనరల్ ఐసన్‌హోవర్ కొత్త ఎత్తుగడలను నెహ్రూ గట్టిగా ఖండించటం; దూర ప్రాచ్యంలో యుద్ధం విస్తరించే ప్రమాదం; సామ్రాజ్యవాద దేశాలకు వ్యతిరేకంగా సోవియట్ యూనియన్‌కూ ప్రజాచైనాకుకూడా వ్యతిరేకంగా "తటస్థశక్తి" (థర్డ్ ఫోర్స్)గా ఇండియాను పెంపొందించాలనే బెవాన్ సూచనలను తిరస్కరించడం; అణచివేయబడుతున్న కెన్యా ప్రజల పోరాటానికి సానుభూతి చూపించుట.

భారతదేశ ప్రయోజనాలు

ప్రపంచ శాంతిలోను, ఆసియా స్వాతంత్ర్యంలోను ఇండియా ప్రయోజనాలు ముడిపెట్టబడి వున్నాయి. ఇండియాలోని కష్టజీవులైన ప్రజా సామాన్యపు ప్రయోజనాలు మాత్రమే ఇలా ముడిపెట్టబడియుండలేదు. ఇండియన్ ప్రజలలోని విస్తృతభాగ ప్రయోజనాలు - బ్రిటిష్ లేక అమెరికన్ సామ్రాజ్యవాద కబంధంతో కట్టుబడనటు వంటియూ, ఇండియా జాతీయప్రయోజనాలను గుర్తించేటటు వంటియూ జాతీయ బూర్జువా ప్రయోజనాలు కూడా, వీనితో ముడిపెట్టబడి వున్నాయి.

ఇలా పెంపొందుతున్న పరిస్థితిపై సామ్రాజ్యవాద పరిపాలక వర్గాలు గాఢరూపడిపోతున్నాయనుటలో సందేహము లేదు. ఇంతేగాదు. వి. రా. సమితిలో ఇండియా, యితర ఆసియా దేశాలు, మధ్యప్రాచ్యదేశాలు వోటు పరిపాలక వర్గాలలో అతి ముఖ్యులు వ్యక్తం చేశారు.

భారత ప్రజల, తదితర ఆసియా దేశ ప్రజల ప్రథమ కర్తవ్యం, "ఆసియాప్రజలతో ఆసియా ప్రజల యుద్ధం" అనే అమెరికన్ దురాక్రమణ పరులయుద్ధ పథకాలనునిస్సంశయంగా, నిశ్శబ్దంగా ఓడించి దానిస్థానే, ఆసియా అంతటా శాంతి, ఆసియా ప్రజలందరికీ స్వాతంత్ర్యం ఒనగూరేటట్లుప్రయత్నించడమే!

ఇట్టి ఆశయసఫలతకు ప్రథమ ప్రయత్నం వియత్నాం, మలయా, బర్మాలలో సామ్రాజ్యవాదులు జరుపుతున్న యుద్ధం ఆపివేయబడడమే. ప్రజాస్వామిక చైనా ప్రభుత్వాన్ని గుర్తించి, చైనా రిపబ్లిక్‌నకు మిత్రరాజ్య సమితిలో సముచితస్థాన మీయడమే;

భారతదేశంలో అమెరికన్ సామ్రాజ్యవాదులకు, బ్రిటిషు సామ్రాజ్యవాదులకుగల అధికార ప్రాబల్యాన్ని, తక్కువగా అంచనావేయడం, ఎంతో ప్రమాదకరమైనభ్రాంతి కాగలదు. భారతదేశంలో, బ్రిటిష్‌సామ్రాజ్యవాదమింకా ఎంతో బలంగా వేళ్ళూనుకునే వున్నది. అమెరికన్ సామ్రాజ్యవాదం తన వ్యాప్తిని అత్యంత ప్రమాదకర తీవ్రతతో, వృద్ధి చేసుకుంటున్నది. బిలేటరల్ టెక్నికల్ ఎయిడ్ కన్వెన్షన్‌లో సాంకేతిక సహాయం, సాంకేతిక నిపుణుల పర్యటన, కమ్యూనిటీ ప్రాజెక్టులు అనే వివిధ రూపాలలో, ఈ అమెరికన్ సామ్రాజ్యవాద విస్తరణ ద్యోతకమౌతూనే వుంది.

భారతదేశంలోగల పెట్టుబడిదారులు ఇండియాలోగల అమెరికన్, బ్రిటిషు సామ్రాజ్యవాదుల పెట్టుబడిదారులతో పూర్తిగ కలిసిపోయివున్నారు. అయినప్పటికీ భారతదేశ ఐచ్ఛిక శాంతి విధానం కొరకు, జరిగేపోరాటం నిస్సందేహంగా జయప్రదం కాగలదు.

ఏదో బ్రహ్మాండమైన శక్తిగలదిగా ఊహింపబడుతున్న అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని చూసి అనవసర భ్రాంతితో భయపడేవారికి, అవన్నీ వృథాభ్రమలనిభృవపరచేందుకు సింహళ దేశమొక ఉదాహరణ.

అయితే సింహళప్రభుత్వ ఏ విధంగాను అభివృద్ధికరమైన ప్రభుత్వమని గాని, లేదా తీవ్రవాద ప్రభుత్వమని గాని చెప్పలేము; కాని, అమెరికన్ సామ్రాజ్యవాదులు, సింహళ ప్రభుత్వం చైనాతో చేసుకున్న రబ్బరు, ధాన్యవర్తక ఒడంబడికను రద్దుచేసు రోనవలసినదని, సింహళ ప్రభుత్వాన్ని బెదిరించినపుడు, ఐక్యం కలుగచేసుకున్నప్పుడు, బెట్టికి లొచ్చినప్పుడు, సింహళ ప్రభుత్వం, అమెరికన్ ప్రభుత్వ బెదిరింపులను లెక్కచేయలేదు; చైనాతో యిట్టి వర్తక ఒడంబడికవలన సింహళదేశానికి, వచ్చేసరు సంవత్సరాలలోను ఎంతో ఆర్థిక పుష్టికలుగబోతున్నదని సింహళ ప్రభుత్వం గ్రహించుకుంది; తన దేశ ఆర్థిక పుష్టికరం కోసం, అమెరికన్ బెదిరిలపులకు భయపడక, ఎదిరించి, నిలచింది.

అమెరికన్ గుత్తవ్యాపారుల కండగా వున్న ఏకొద్దిమంది వ్యతిరేకతను మినహాయించితే మొత్తం దేశమంతటా అన్ని వర్గాల ప్రజలు సహకారం, సింహళ - చైనా వర్తక ఒడంబడికకు లభియించింది. అట్టి విక్యతయే యిట్టి విధానాలను జయప్రదంచేయగలదని రుజువు చేసింది.

విశాల ప్రజా సంఘటన

జాతీయ సాతంత్ర్య, శాంతి సాధనల కోసమై, భారతదేశంలో విశాల సంఘటిత జాతీయ వేదికని ఏర్పడేటందుకు, భారతదేశ పరిస్థితులన్నీ సముఖంగా వున్నవనేది నిస్సంశయం.

భారత కార్మికవర్గం, విశేషించి, భారత కమ్యూనిస్టుపార్టీ, భారతశాంతి ఉద్యమం, అన్ని అభ్యుదయకర శక్తులు, అట్టి విశాల జాతీయ సంఘటనా స్థాపనలో ఎంతో ప్రాముఖ్యకగల పాత్రను వహించగలవు. ప్రజలను సమీకరించుటలో, నూత్న శక్తుల సంతర్నిర్మాణం చేసుకొనుటలో, ఇతరశక్తుల సహకారాన్ని పొందుటలో, భారతదేశ ప్రజాభ్యుదయానికి మాత్రమే కాక, ప్రపంచ ప్రజల అభ్యుదయ నిమిత్తమై శాంతి కొరకు నూత్న విజయాలను సాధించడంలో, ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి విజయులు కాగలరు.

వీరేశలింగ స్మృతి

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

జననం : 1848 ఏప్రియల్ 16
నిర్యాణం : 1919 మే 27

చీకటిలో పడిపోతోంటే
ఆకటిలో చనిపోతోంటే
దూరపు వెలుగు తెచ్చినదెవరో
తీరనియాకలి తీర్చినదెవరో!
మురుగుకాలవ ముంచువానలను
తరిగేస్తోంటే గర్భగోళములు
తూములెత్తి మురుగంత
సముద్రపు
దారి పట్టించిన పరదారులు
నెవరో!
ఒకటే పాత ఒకటే రోత
కకవికలైన ప్రపంచంబెల్లను
చికిలిచేసి క్రొమ్మెరుపులు తెచ్చిన
శిల్పియెవరో శ్రీ జల్పియెవరో!
మిన్నున వెలుగున్నదికానీ
మన్నున నా వెలుగున్నదా లేదో
మన్నున పంటలుపండించుమురా
మిన్ను వెలుగుకై
వెతపడుమురా
అన్నమేలిమాటలు చెప్పిన
దెవరో!
మారినకాలం, తీరనిదాహం
జారినధీమా, కోరినదాహం
తెలియక, సొలయక,
నడవండంచును
పలికిందెవరో! పలికిందెవరో!!
రామమోహనుడు రాచిన
దారులు
కోమలాత్మకులు కొల్చిన
దారులు
ప్రేమమృదాత్ములు విల్చిన
దారులు
తెరిచినదెవరో! తీసినదెవరో!!
క్రొత్త క్రొత్త మార్గమ్ములుతీసీ
క్రొత్త క్రొత్త దుర్గమ్ములు తెరచీ
క్రొత్త క్రొత్త సర్గమ్ములుచేసీ
చిత్తమెక్కి విహరించినదెవరో!
నటశివ సంధ్యారోచి
కట్టాపటల నిటలాంతకపాతి
స్ఫుటవినీల కేశవచ్ఛవియై
కుటిలపరచినది యెవరో!
యెవరో!!
ఇదియే మంచిది ఇదియేమంచిది
అది మంచిది యప్పటికప్పటి
కది మంచిది వానికి వానికి
ఇది రహస్యమని చూపినదెవరో!
ఒకనైపున సృష్టియు జరుగును
ఒకనైపునలయమూ జరుగును
స్థితి యీ రెండిటినడుమున
యుండును.
ఒకకాలమ్మున నన్నియుండునూ
మహాప్రళయ నటరాజాంశ
ప్రహారమై రయిక తేజఃకణమది
విహారముగ వెడలినదోయ స
సహాయమై వచ్చినదెవరో!

మహాపురుషుని అంత్య సందేశం!

"నాజీవితంలో సాధించవల్సిన కార్యము లింకనున్నాయున్నవి. అవి సాధించబడకపూర్వమే అసువులు వీడవలసివస్తున్నది. అయినా, నాఅనుచరులు మిత్రులు, సంస్కారశాలిరాలు నాయీ మిగిలిన బాధ్యతను నిర్వర్తిస్తారని ఆశిస్తున్నాను. అజ్ఞానంలో, అమాయకత్వంలో, జీవిత సంస్కారంలేని ప్రజా సామాన్యానికి విద్య, విజ్ఞానం, సమానత్వం, సంస్కారం కలిగించడానికి, కృషి జేయాలని కోరుతున్నాను."

యదార్థ ప్రచార రూపకం

బంధ విముక్తి

మూలం : జార్జిసింప్సన్ ★ అనువాదం : రామాశాస్త్రి

స్పెయిన్ దేశంలోని పెద్ద పట్టణాలలో బార్‌సెలోనా ఒకటి. గొప్ప లోహపరిశ్రమలకు, కర్మాగారాలకు ప్రసిద్ధి చెందిన నగరం. 1936 - 39 ల మధ్యకాలంలో జరిగిన దేశ విముక్తిపోరాటంలో ఈ పట్టణ కార్మికవర్గం అద్భుత శౌర్య సాహసాలను ప్రదర్శించింది ఈనాడు ఫ్రాంకో నియంతృత్వమునకు డాలర్ సామ్రాజ్యవాద నిర్మూలనకు, దేశంలోని కార్మికవర్గం వీరోచితంగా వివిధరూపాలలో పోరాడుతున్నది. ఆ పోరాటాలలోని ఒక సంఘటన ఈ నాటికకు ఇతివృత్తం. నేటి స్పెయిన్ నిజపరిస్థితులకీ నాటిక ఒక అద్దం వంటిది.

[తెర లేవగానే గుడ్డి వెలుతురులో ముగ్గురు మనుష్యులు ఛాయల్లాగ కన్పడుతూ వుంటారు. ఒకడు రంగస్థలం ముందు భాగంలోవుండి అటూ ఇటూ ఎవరన్నా వస్తున్నారేమో అని చూస్తూ వుంటాడు. మిగతా ఇద్దరు వెనక భాగంలో గోడమీద ఏదో వ్రాస్తూ వుంటారు. ఒకడు మంచెలో పని చేస్తున్నాడు. రెండవవాడు గిన్నె పట్టుకుని అందిస్తున్నాడు. వ్రాసే విషయం కనపడడంలేదు.]

ముందువాని కంఠం : తెల్లవారొస్తున్నది. త్వరగా కానివ్వండి.

గిన్నె పుచ్చుకున్నవాని కంఠం : అయిపోవచ్చింది...ఎఫార్...జాగ్రత్త ఇదిగో! ఇక్కడ సరిగా లేనట్టుంది.

వ్రాస్తున్నవాని కంఠం : సరిగా కన్పించడంలేదుడి! కాని, అంతా సరిగా వుంటుందిలే...ఇంకా అంకెలే మిగిలివున్నాయి.

(ప్రక్కకు జరుగుతాడు)

ముందువాని కంఠం : ఆ దళం ఇబ్బందుల్లో పడకుండా వుండి...

గిన్నె పుచుకున్నవానికంఠం : ఏం? ప్రమాదంవున్న ప్రదేశానికి వెళ్ళారా?

ము॥ కంఠం : అవును! ఓడరేవు కెళ్లారు. అక్కడ ఎప్పుడూ పహారా లుంటాయి.

గి॥ కంఠం : ఇదిగో! చాలాకాలం నుంచీ వాళ్ళు యీ పనిని నిర్వహిస్తున్నారుగదా... మనకంటె, ముందు నుంచీ... ఆ... అవును... వాళ్ళకు తెలుసులే, ఏం చెయ్యాలో ఎట్లా చెయ్యాలో, వాళ్ళకు తెలుసు. అదీగాక, అక్కడ ఏదన్నా ప్రమాదం వస్తుందనుకుంటే ఆత్మరక్షణకు అనేక అవకాశాలున్నాయిలే.

వ్రాసేవాని కంఠం : అబ్బ! కాస్త ఊరుకుందురూ! గొడవచేయక! అసలే అంకెలురాక, బుర్రపనిచేయకచస్తూంటే ...ఊ...ఇక్కడ 3 తర్వాత 4...

(వ్రాయటం పూర్తి అయింది మిగతా ఇద్దరూ దగ్గరకు చేరారు)

ఎల్లా కనపడుతుందో చూడాలని వుంది. కాని ఏంలాభం! ఇదవ చీకటి ఏంచేస్తాం.

గి॥ కంఠం : (నవ్వుతూ) మనవాడు అమాంతం కళాకారుడైపోయినట్లు ...

ము॥ కంఠం : ఆపండి మీ ఎకసెక్కాలు! మనం పెంటనే వెళ్ళిపోవాలి. (ఇద్దరిలో ఒకడితో) మాడు! యీ కుంచె, గిన్నె తీసుకెళ్లి మేరియా కివ్వు. రేపు తెల్లవారుఝామున కలుద్దాం 4 గంటలకు...ఆ; అక్కడ! తెలిసిందా! ఎవరో వస్తున్నట్లున్నారు. వెళ్ళండి... ఊ...

(ఇద్దరూ వెళ్ళిపోతారు. అటూ ఇటూ చూచి ముందువాడు కూడా ఇంకోవైపు వెళ్లిపోతాడు)

2

[తెల్లవారింది. రంగస్థలంపైఎవ్వరూ లేరు. పట్టణం నిద్రమేల్కొంటోంది. కర్మాగారాల్లోని యంత్రాల మోతలు కూతలు వినిపిస్తున్నాయి. మోటారు బళ్ళు నిటారుగా నడిచిపోతూంటాయి. ఒక మనిషి - చేతిలోని కర్రతో తడుముకుంటూ వస్తాడు.]

గుడ్డివాడు : శుభోదయం అబ్బాయిలూ! (నుంచొని వింటాడు) ఎవ్వరూలేరూ? ఇందాక ఎవరో వున్నట్లు చప్పుడైంది? అవును..... వున్నారు...ష్షూ.....అబ్బాయిలూ! నేనూ...ఒజేని...గుడ్డివాడ్ని...(అణచుకోలేక నవ్వుతాడు) నేను వస్తున్నట్లు తెలుసుకొని వెళ్ళిపోయారు. అందరూ స్నేహితులే...అవునుఅందరూ స్నేహితులే (కొన్ని అడుగులేస్తాడు) ఇదిగో పెద్దగోడ! (నవ్వుతాడు) అంతా ఇదే చెప్పుకుంది! (రెండో చేత్తో గోడ మీద వెదుకుతాడు) ఆ...ఇదీ గోడ! చూద్దాం ఎక్కడ మొదలో...ఇదిగో ...ఇక్కడ (వ్రాసిన అక్షరాలను వ్రేళ్ళతో చదువుతున్నట్లు తడుముతూ) 34గుర్ని...విడ...దల...విడుదల... చెయ్యాలి (ఆగుతాడు : అరుస్తాడు) 34 గురుని విడుదల చెయ్యాలి! (ఆక ప్మాత్తుగా అంతా వెలుతురు. గోడ మీద మాటలు అందరికీ కనబడుతూంటయి. గుడ్డివాడు అరుస్తాడు) 34గుర్ని విడుదలచెయ్యాలి! (ముందుకు వస్తాడు. ప్రేక్షకుల వైపు తిరిగి) శుభోదయం! అద్భుతంగా ఆరంభ మైందీరోజు! కొద్ది క్షణాల్లో అనేక మంది, యీ గోడ పక్కనుండి నడిచిపోతారు. అందరూ చూస్తారు. చదువుతారు. భలేమంచి రోజు! ఈరోజంతా గుక్కెడు ద్రాక్ష రసం మెదడులోకి వొచ్చినట్లు, గుండెల్లో మంటల రేగినట్లు వుంటుంది - ఉడికిపోతుంది... ఈ రోజంతా! పూరంతా! బార్‌సెలోనాకిది మంచిరోజు! మీకందర్నీ కూడా! '34 గుర్ని విడుదలచెయ్యాలి' అంటూ నినదించే, గర్జించే బార్‌సెలోనాకిది మహోదయం! (ఇంకా ముందుకొస్తాడు; పట్టణంలో ధ్వనులు పెద్దగా వినిపిస్తూవుంటయి) నన్ను ఓకే అంటారు. గుడ్డివాడ్ని. నన్నందరూ ఎరుగుదురు. ప్రజా సైన్యంలో సార్జెంటుగా పనిచేసాను. ఎబ్రో యుద్ధరంగంలో తలకు పెద్ద గాయం తగిలింది. 32మాసాలు పోరాడి భూమిమీద శాంతి స్వాతంత్ర్యాలను కాపాడాము. అప్పుడు మా చేతుల దండలమీద వున్న తోరణాలకు, పట్టుతో అల్లిన పంచకోణాల నక్షత్రం ఉండేది. (ధ్వనులు వింటూ) పని పాటలకీ, పోరాటాలకీ నిద్ర మేల్కొంటున్న బార్‌సెలోనను చూడండి! ఓడరేవు కార్మికులారా రుభోదయం! ఉక్కుపరిశ్రమల్లో కార్మికులారా, గుడ్డల మిల్లుల్లో కార్మికులారా అభివందనాలు! విద్యార్థులారా, గుమాస్తాల్లారా, కాటలోనియా మహిళల్లారా అభివందనాలు! విప్లవాభివందనాలు! మనుష్యకోటి కంఠాలు ఏకమై గర్జించుగాక! కామ్రేడ్‌లారా వెడ్ లైమున్‌కొని యితర కామ్రేడ్స్‌నీ విడిచి పెట్టండి! సమ్మె నాయకులను విడిచి పెట్టండి!

3

(బార్‌సెలోనా గవర్నరు కార్యాలయం. విసుగ్గా ఏవో కాగితాలుచూస్తూ వుంటాడు. తలుపు తెరచుకొని కార్యదర్శివస్తాడు.)

కార్యదర్శి : సర్!

గవర్నరు : ఏమిటి విశేషం?

కార్యదర్శి : ఫలంజి ప్రతినిధి, పోలీసు చీఫ్ వచ్చారు...

గ : ఇప్పటికే ఆలస్యం జరిగింది. వెంటనే తీసుకురా! మేం కొన్ని అత్యవసర నిర్ణయాలు చేయాలి. నీవు కూడా మాతో వుండు.

(కార్యదర్శి వెళ్ళి ఆ యిద్దరితో తిరిగి వస్తాడు, పరస్పరం నమస్కరించుకొంటారు)

గ : కూర్చోండి మహాశయుల్లారా (పోలీసు అధికారితో) ఇంతకుముందే మీరు పంపినరిపోర్టులను చదువుతున్నా. మీరు పట్టుకున్నవాళ్ళు చెప్పినదాన్ని బట్టి వాళ్ళు నిరాశా జనితంగా లేరు.

పోలీసు అధికారి : దురదృష్టం సార్! చాలా ఆశాజనకంగావున్నారు.

గ : ఇది సహించరానిది! దీనిబట్టి అంతా స్పష్టంగా తెలుస్తోందిగదా మీకు. (ప్రతినిధితో) ఇది వినండి. (ఒక రిపోర్టు చదువుతాడు) "పారిశ్రామిక ప్రాంతాల్లో, లోహకర్మాగారాల కార్మికులకు 34 గుర్ని విడుదల చెయ్యాలి" అని డిమాండుచేస్తూ కొన్ని వేల కరపత్రాలు చాలాచోట్ల బహిరంగంగా పంచిపెట్టబడ్డాయి. కార్మికులు తమ ప్రియతమనాయకుని బంధించిన ప్రభుత్వంపట్ల ఉద్రిక్తులైనారు. పట్టు పగలే నిషేధాజ్ఞలను ఉల్లంఘించుతూ సభలూ సమావేశాలూ జరిపి, కార్మిక వర్గం ఐక్య కార్యచరణకు పూనుకొంటోంది. విరాళాలు విరివిగా వసూలు అవుతున్నాయి. అటు మునిసిపల్ అధికారులూ, పోలీసులూ, గోడల మీది వాగ్దానాలు తుడవడానికి దళాలను ఏర్పాటు చేస్తున్నారు. కాని పట్టణ గర్భంలోనే మళ్ళీ మళ్ళీ గోడలు వాగ్దానాలతో నిండి పోతున్నాయి."

చూచారా! ఈ విధంగా రోజంతా దవడ వచ్చు,

ప్రతినిధి : నాకు తెలుసు సార్!

గ : దీని మీద మీ అభిప్రాయం ఏమిటి?

ప్ర : అట్టేచూస్తే ఈరోజుల్లో విప్లవాలు బహు త్వరగా మొలని పెరిగిపోతున్నాయి. అంతకుమించిన బలంతో వాటిని మనం పెకలించి పారెయ్యాలని నా అభిప్రాయం.

పో: అ; అంటే మీ ఉద్దేశ్యం? పోలీసు బలగం చాలదనీ వారిలో రాజభక్తిలేదనేగా?

ప్ర : క్షమించాలి. మనలో మనం అనుకుంటున్నాం. అలా ఉద్రేకపడకండి. నేను పోలీసుల రాజభక్తిగాదు శంకించడం - వారి శక్తి సామర్థ్యాలను.

పో॥ అ : మీరెంత బాగా నిర్వహిస్తారో నేను చూస్తాను గా అంతేందుకు మీరూ, ఫలెంజి అధిపత్యంలో వున్న మీ కార్మికసంఘాలూ కార్మికులంతా తమవైపే వున్నారన్నారే! ఇప్పుడేమైంది? ఏమున్నా చేయగలిగారా? సమ్మెనుండి కార్మికుల్ని తిప్పగలిగారా! ఏం?

గ॥ : (వెంటనే అందుకుంటాడు) మీ యిద్దర్నీ శాంతంగా ధైర్యముగా ఉండమని కోరుతున్నా. పరిస్థితి చాలా ప్రమాదంగా ఉంది. రేపు తెలుసు. అందువల్ల మనం మరింత జాగ్రత్తగా వుండాలి. భయంకరమైన గత మార్చిసెల తరువాత నన్ను ఈ పట్టణానికి గవర్నరుగా నియమించినపుడు, సైనికుడిగా సైన్యపు జనరల్‌గా నా విధులను....

పో॥ అ : దయచేసి సైన్యం ప్రసక్తి లేదట్టు జనరల్!

ప్ర : అవును సైన్యం లయటకు అడుగు పెట్టకుండానే ఒక ప్రత్యేకతను సాధించింది. సైగా బారక్స్‌లోనే వుండాల్సి వచ్చినా చక్కని వినయ విధేయతలను ప్రదర్శించింది.

పో॥ అ : అదే మంచిదైంది. వాళ్ళు బారక్స్‌లోనే వుండకుండా వున్నట్లయితే నిజంగామనం ఇక్కడ ఇట్లా వుండేళ్ళమేగాదు.

గ : సరే ... మనం యిప్పుడు వున్న ... పరిస్థితి గురించి మాట్లాడుకొన్నాం. తప్పకుండా ఎదుర్కోవాలి అంతే! ...

పో: అ: నా ఉద్దేశ్యంలో గత నేనవి నాటి పరిస్థితులకు మించినవాటిని మనం యిప్పుడు ఎదుర్కొంటున్నాం. బార్‌సెలోను ప్రజలు వారికి విజయం తప్పదని నమ్ముతున్నారు. విజయం తప్పదనేటంతటి ఆత్మవిశ్వాసం వారికుంది. కాబట్టి మనం తీవ్ర చర్యలు వెంటనే తీసుకోవాలి.

ప్ర : ఏమిటా చర్యలు?

(మౌనంగా ఒకరి నొకరు చూసుకుంటారు)

కా : (దగ్గుతూ) క్షమించండి. ఒక మనవి ...

గ: ఓ తప్పకుండామాట్లాడవచ్చును.

కార్యదర్శి : న్యాయచట్టం దృష్ట్యా చర్యలకు దిగేముందు, ఇప్పుడున్న వాస్తవిక పరిస్థితిని నేను తెలుసుకోవచ్చునా?

ప్ర : "న్యాయచట్టం దృష్ట్యా" అని అనడంలో మీ అభిప్రాయం?

కార్యదర్శి : క్షమించండి. చట్టరీత్యా విచారణను దృష్టిలో వుంచుకొని మాట్లాడుతున్నాను. అరెస్టుచేయబడ్డ వారిదగ్గరనుంచి సేకరించిన విషయాలూ, వివరాలూ మనకేమన్నా ఉపయోగపడ్తాయా?

గ : అవునవును. మంచిపాయింటు (పోలీసు అధికారితో) ఫైదీలదగ్గరనుండి సేకరించిన వివరాలు చెప్పండి.

పో॥ అ : వివరాలా? ఒక్కటి కూడా లేదు! (అరుస్తాడు) ఆ గాడిదల దగ్గరనుంచి ఒక్కమాట కూడా బయటకు తీయలేకపోయాం సార్! రెండుమాసాలు స్టేమన్ పెట్లలో ఉంచి అన్ని పద్ధతులూ ప్రయోగించి చూశాం. ...'అన్ని పద్ధతులూ' అంటే మీరు అర్థం చేసుకున్నారను కుంటాను. కాని ...ఏం చేసినా వాళ్ళతో ఏం చెప్పించలేం సార్!

గ : మీరు ఇంతగా ఇన్నివిధాల ప్రయత్నించినపుడు ఏదో కొద్దిగా అన్నా చెప్పకుండా వుండరే!

పో॥ అ : అవును! చెప్పారు! అదే మీకు వినాలని ఉందా?

గ : తప్పకుండా!

పో॥ అ, (కాగితాల కట్ట విప్పుతాడు) ఇదిగో అందులో ఒకడు చెప్పింది. వీడిపేరు లోపెజ్ రైమన్‌డో వీడొక లీడరు. గత మార్చి సమ్మెలు నడిపినవారిలో ముఖ్యుడు. (నెమ్మదిగా) చిన్నవాడైనా చాలా ప్రమాదకరమైన మనిషి. కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ సభ్యుడు. ఇవి అతను చెప్పిన మాటలు. 'వాడేరు గ్రిగిరియాలోపెజ్ రైమండో' (పోలీసు అధికారి చదువుతున్నట్లు పోజులో ఉంటాడు. తర్వాత మాటలు లోడ్ స్వీకర్‌లోంచి వినబడ్డాయి).

(మిగతా రేపటి పేజీలో)